# ఆంధ్రజ్యోతి

సచిత్ర వారపత్రిక

## 1986 పద్మాలయవారి

నవలా నవమోహిని

## సస్పెన్స్ థ్రిల్లర్ నవలలపోటీ

## రూ.9,000 బహుమతులు

తెలుగు పాఠకుల అభిరుచులలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విజయవాడలోని "పద్మాలయా పబ్లికేషన్స్" సంస్థవారు ఆంధ్ర జ్యోతి సచిత్ర వార పత్రిక సహకారంతో పై నవలల పోటీని నిర్వహింప నిశ్చయించారు.

రచయితలు, రచయిత్రులు సమధికోత్సాహంతో పాల్గొని ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నవలల పోటీని విజయవంతం చేసి "మూడువేల రూపాయలు"చొప్పున"మూడు విడిబహుమతుల"ను గెలుచుకొని పాఠకుల్ని అలరింపగలరని ఆశిస్తున్నాము. ఈ పోటీ నిమిత్తం ఉత్తమ సస్పెన్స్ థ్రిల్లర్ నవలలను రచయితల, రచయిత్రుల నుంచి ఆహ్వానిస్తున్నాము.

**నిబంధనలు:**

1)* బహుమతి పొందిన నవలలను పద్మాలయా పబ్లికేషన్స్‌వారు ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రికలో సీరియల్ అయాక పుస్తక రూపంలో ప్రచురించుకొనే హక్కును కలిగి ఉంటారు.

* బహుమతులు గెలుచుకొన్న మూడు సస్పెన్స్ థ్రిల్లర్ నవలలను పద్మాలయా సంస్థ ప్రకటిస్తుంది.

* ఈ నవలలకు వేరే 'రెమ్యూనరేషన్' అంటూ ఉండదు.

* బహుమతి మొత్తమే పుస్తక రూపంలో ప్రకటించుకోవడానికి కూడా హక్కులు కల్పిస్తుంది.

2)* పోటీకి పంపే నవలలు అరతావు సైజులో 150-200 పేజీలకు మించకుండా ఉండాలి.

* కాగితానికి ఒకపక్కనే సిరాతో స్పష్టంగా వ్రాయాలి.

3)* అనువాదాలు, అనుకరణలు పంపరాదు.

* నవల తన స్వంతమని ఇంతకు ముందు అచ్చుకాలేదని, అనుకరణ, అనువాదం కాదని హామీ పత్రం రాసియివ్వాలి.

* కవరుపైన "పద్మాలయా వారి సస్పెన్స్ థ్రిల్లర్" నవలల పోటీకి అని స్పష్టంగా రాయాలి.

* అంగీకరించని నవలల వ్రాత ప్రతులను తెప్పించడానికి వీలుగా తగిన పోస్టేజీ అతికించి, సొంత చిరునామా రాసిన కవరును విడిగా జతచేసి పంపాలి.

4)* నవలల పోటీ ఫలితాలు ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక 1986 సంక్రాంతి సంచికలో ప్రకటిస్తాము.

* బహుమతి పొందిన మూడు నవలలో ఒక నవల ప్రచురణ సంక్రాంతి ప్రత్యేక సంచిక నుంచి ప్రారంభం అవుతుంది.

* బహుమతుల నిర్ణయంలో ఆంధ్ర జ్యోతి సచిత్ర వార పత్రిక సంపాదకులదే తుది నిర్ణయం.

* బహుమతి ఫలితాల గురించి ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.

* 'పద్మాలయా పబ్లికేషన్స్' సంస్థ విజయవాడవారు పుస్తకరూపంలో ప్రకటించడానికి అంగీకరించినవారే పోటీలో పాల్గొనాలి.

* మా నవలలను—

ఎడిటర్

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

పి.బి.712 విజయవాడ-520 010 కృష్ణాజిల్లా

నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ 15-11-1985

కొలవేని ఢోటుని కథ

## "స్త్రీలకు మాత్రమే"

సిటీ బస్‌లో ఓ కిటికీ ప్రక్కన కూర్చొని బయట పరుగెడుతున్న వాటిని చూస్తున్న నేను ఏవో అరుపులు వినిపించి దృష్టి బస్సులోకి మరల్చాను. ఓ ఆడమనిషి కండక్టర్‌తో గొడవ పడుతోంది.

"ఏంటయ్యా మాత్ర యిమ్మంటే అట్లాచూస్తావ్. ఎగ్గొడదామని ఎత్తా. నాదగ్గర నీ పప్పులేం ఉడకవ్" ఆవిడ దబాయిస్తుంది. పాపం కండక్టర్ బిక్కమొహం వేసి "తల్లీ అర్థమయ్యేట్టు చెప్పమ్మా. మాత్రేంటి నేనివ్వడమేంటి?" సాధ్యమైనంత సహనంతో అడిగాడు.



"ఏం తెలీనట్లు మాట్లాడతావే ఇదో అబ్బాయ్ మీరు చేసే మోసాలన్నీ ఈ నాంచారమ్మకు తెలుసు. మాత్రలివ్వకుండా వాటిని అమ్ముకు తింటారు. చూట్టానికి మొరటుగా కన్పించినా, ఎక్కువగా చదువుకోకపోయినా నాకూ చదవడం వచ్చు. మాత్రలిస్తావా, పోలీస్ రిపోర్టిమ్మంటావా? దబాయించేస్తుందావిడ. అప్పటికే బస్‌లోని జనాలందరూ వారిద్దరి వాదనను క్యూరియాసిటీతో గమనిస్తున్నారు. డ్రైవర్ కూడా అప్పుడప్పుడూ ఎదుటి అద్దంలోంచి గమనించడం గమనించాన్నేను. కండక్టర్‌లో సహనం చచ్చిపోయింది కాబోలు "మాటలు జాగ్రత్తగా రానీయ్ ఇదేమన్నా మందులషాపా మాత్రలివ్వడానికి" రెచ్చిపోయాడు. "మరలాంటప్పుడు ఆ బోర్డులెందుకూ రాయించడం" ఇంకా రెచ్చిపోయింది ఆ నాంచారమ్మ చేతి చూపుడు వ్రేలితో కిటికీ పైన వ్రాసి ఉన్న బోర్డును చూపిస్తూ. అందరం ఆత్రుతగా పైకి చూశాం. ఒక్క క్షణం. అంతే బస్సంతా ఒకటే నవ్వులు. సడెన్‌గా బస్సాగిపోయింది. అటు చూస్తే డ్రైవర్ కడుపు పట్టుకుని కంపిస్తూ ఉన్నాడు నవ్వాపుకోలేక. విషయం అర్థంగాని హాఫ్ నాలెడ్జి నాంచారమ్మ మాత్రం మౌనంగాఉండిపోయింది. ఆశ్చర్యంగా నోరెళ్ళబెట్టి. ఇంతకీ ఆ బోర్డేదో చెప్పలేదు కదూ! "స్త్రీలకు మాత్రమే". అయితే "మే" కట్ అయిపోయి ఇన్ని తంటాలు తెచ్చింది.

—శింగరాజు మాధవరావు